మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 4 ఆగస్టు 2024 పేజీలు 8

- మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొట్టిస్తున్న అధికారులు
- గృహాలు నిర్మిస్తున్నారు పర్మిషన్ మాత్రం గాలికి వదిలేస్తున్నారు
- వార్డు అధికారులకు తెలిసిన అమ్మమ్మాలకు ఆశపడుతున్నారా?
- మునిసిపాలిటీకి ఆదాయం పెంచే అధికారులు కరువయ్యారు
- నిద్రమత్తులో మున్సిపల్ అధికారులు



# అక్రమ కట్టడాలను అరికట్టే అధికారి లేరా?

**అలంపూర్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీలో అభివృద్ధి చెందాలంటే మున్సిపాలిటీలో ఉన్న ఆదాయ ఓనర్ల ద్వారా ఇతరత్రా సంపద ద్వారా ఆదాయ సంపదను పెంచి ఆయా మున్సిపాలిటీల అభివృద్ధిని ప్రజల యొక్క అవసరాల నిత్యా సంబంధిత మున్సిపల్ అధికారులు మున్సిపాలిటీ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ మున్సిపాలిటీకి వస్తున్న ఆదాయాన్ని సమకూర్చి ప్రజలకు కావలసిన అవసరాలను సమకూర్చే బాధ్యత ఆయా మున్సిపాలిటీల అధికారులు పాలకమండలి సభ్యులు బుజ స్కందాలపై ఉంటుంది. రాష్ట్రంలోని కొన్ని మున్సిపాలిటీలలో సంబంధిత అధికారులు పట్టి పట్టనట్లుగా తమ విధులను నిర్వర్తిస్తూ ఆదాయం వస్తే మాకేంటి రాకపోతే మాకేంటి అనే ధోరణిలో తమ విధులు నిర్వర్తిస్తూ మంత్రంగా ప్రతిరోజు కార్యాలయాలకు వచ్చి వెళుతున్నారా తప్ప మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం పైన అధికారులు ఎలాంటి దృష్టి ఆరించకపోవడం చాలా విదురకరమని ప్రజలు అట్టి మున్సిపాలిటీ అధికారులపై పాలకమండలిపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా లో అల్లంపూర్ మున్సిపాలిటీలో ఆదాయ వనరులపై అభివృద్ధిపై అక్రమ గృహాల కట్టడాలపై అధికారుల పాలకమండలి సభ్యుల పర్యవేక్షణ కరువైందని చెప్పవచ్చు అల్లంపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిపై అధికారుల నిర్లక్ష్యంపై పై ఓసారి పరిశీలిద్దాం... జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ కేంద్రమైన అలంపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంగా నిలిచిందని చెప్పవచ్చు. మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు పాలకమండలి సభ్యులు ఏమాత్రం పట్టించుకోకుండా అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే నిలిచిపోయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి చెందాలంటే సంబంధిత వనరులు ద్వారా నూతన గృహాలు నిర్మించే లబ్ధిదారుల నుంచి అనుమతులు ఇచ్చి ఆదాయం సమకూర్చే బాధ్యత వివిధ తదితర వనరులపై ఆదాయాన్ని సమకూర్చి మున్సిపాలిటీలో ప్రజలకు కావలసిన అవసరాలను సమకూర్చే ఆదాయం ద్వారా ప్రజల అవసరాలను తీర్చాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులు పాలకమండలి సభ్యులకు ఉంటుంది. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులే గండి కొట్టే

మిగతా 2లో

## కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య
# ప్రోటోకాల్ వివాదం

- శిలాఫలకంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పేరు ఉన్నందున బిజెపి కార్యకర్తల అభ్యంతరం
- ఎరువుల దుకాణాన్ని ప్రారంభించకుండా వెళ్లిపోయిన ఎంపీ డీకే అరుణ





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ మరియు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరు కావడం జరిగింది. శిలాఫలకంపై ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి పేరు లేనందున అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ పేరు ఉన్నందున బిజెపి కాంగ్రెస్ పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు ఇరువర్గాల మధ్య ఘర్షణను సర్దుమనిగరు. ఎంపీ డీకే అరుణ

మిగతా 2లో

## వెంచర్ పై ఎలాంటి చర్యలు తీసుకోను...!
# నీవేమైనా రాసుకో..

### - కమిషనర్ నిర్లక్ష్య సమాధానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** పట్టణంలోని కురుమిద్ద రోడ్ గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న 746/ఈ/1 సర్వే నెంబర్ నాలుగు ఎకరాలలో బిఆర్ఎస్ నేత, కౌన్సిలర్ భర్త అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. సదరు వెంచర్‌లో ప్లాట్ల రాళ్లు తొలగింపు విషయం పై శనివారం మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్ ను చరవాణిలో సంప్రదించగా అట్టి వెంచర్ లో నేను ప్లాట్ల రాళ్లు తొలగించను, నీవేమైనా రాసేది ఉంటే రాసుకో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ ఫోన్ కట్ చేయడం జరిగింది, కల్వకుర్తి పట్టణంలో వెలుస్తున్న అక్రమ వెంచర్లను అరికట్టాల్సిన కమిషనర్ వాటిని అరికట్టకపోగా పై పెచ్చు సమాచారం కోసం ఫోన్ చేసిన విలేఖరికి ఆశ్చర్యపోయేలా సమాధానం చెప్పడం చూస్తుంటే అక్రమాలలో కమిషనర్ కు ప్రత్యక్ష పాత్ర ఉన్నదని చెప్పకనే చెబుతుంది. ఒక్కోసారి ఒక్కోలా సమాధానం చెబుతూ తాను కమిషనర్ ను అన్న బాధ్యతను మరిచి వ్యవహరిస్తుండడం ఆయనకే చెల్లుబాటు అవుతుందని చెప్పవచ్చు. అక్రమాలకు సంబంధించిన సమాచారం మున్సిపల్ కమిషనర్ గా ఆయన దృష్టికి వస్తే వాటిపై తీసుకునే చర్యల గురించి చెప్పాల్సింది పోయి నిర్లక్ష్య సమాధానం చెప్పడం ఆయన పనితనానికి దర్పణంగా నిలుస్తుంది. అయితే ఆ వెంచర్ అక్రమ వెంచర్ అని తెలిసి గత మూడు నెలల క్రితం కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి ప్లాట్ల రాళ్లను తొలగించడం జరిగింది. తదనంతరం వెంచర్ యజమాని అధికార పార్టీ ఓ నేత అండదండలతో గుట్టుచప్పుడు కాకుండా ఇటీవల మళ్ళీ ప్లాట్ల రాళ్లు పాతడం చర్చనీయాంశమైంది. ఈ అక్రమ వెంచర్ లో మళ్లీ ప్లాట్ల రాళ్లు పాతిన విషయంపై గత వారం రోజుల క్రితం సూర్య దినపత్రికలో వార్తా కథనం రావడం జరిగింది, సదరు వెంచర్ పై ఇలాంటి చర్యలు తీసుకున్నారు, అనే విషయంపై కమిషనర్ ను సంప్రదించగా పైన పేర్కొన్న విధంగా సమాధానం చెప్పడం గమనార్హం.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను
# త్వరితగతిన పరిష్కరించండి

### - జిల్లా కలెక్టర్ బాదావాత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిత్తల్ ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి రోజు పెండింగ్ దరఖాస్తులు పరిశీలించాలన్నారు. జిల్లా కలెక్టర్ బాదావాత్ సంతోష్, మాట్లాడుతూ , జిల్లాలో కలెక్టర్, అదన కలెక్టర్ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను రానున్న వారం రోజుల్లో

మిగతా 2లో

# జూరాల ప్రాజెక్టుకు భారీగా కృష్ణమ్మ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కృష్ణానది పరిధిలో ఎక్కువన వర్షాలు వరదలతో నది పరిధిలోని ప్రాజెక్టులకు వరద ప్రవాహము కొనసాగుతుంది జూరాల ప్రాజెక్టు జలకల సంతరించుకుంది ఎగువ ప్రాంతాలైన మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రంలో ఏకధాటిగా భారీ వర్షాలు కురుస్తుండడంతో భారీగా వరద పోటెత్తుతుంది వరద ఉధృతి రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 2,90,000 క్యూసెక్కుల నీరు వస్తుందని అధికారులు తెలిపారు. అంతే మొత్తంలో దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 37 గేట్లు తెరిచి 2,50,786 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

మిగతా 2లో

సూర్య
www.suryaa.com

ఆదివారం
4 ఆగస్టు 2024

## ప్రోటోకాల్ వివాదం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ ఇటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా మనపై ఉంటుంది అని ఆమె అన్నారు. అధికారుల నుంచి వివరాలు తెప్పించుకొని శిలాఫలకాలు పెట్టించాలి అని ఎంపీ డీకే అరుణ తెలిపారు. సహకార సంఘం పరపతి లో ఎరువుల దుకాణం ప్రారంభోత్సవం చేసుకోవడం ఎంతో సంతోషకరమని అదే విధంగా ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ వర్తింప చేయాలని అధికారులకు తెలిపారు. శిలాఫలకంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పేరు ఉన్నందున ప్రారంభోత్సవంలో ఎంపీ డీకే అరుణ పాల్గొనకుండా వెళ్లిపోవడం జరిగింది

## త్వరితగతిన పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

క్లియర్ చేయనున్నట్లు వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి కి తెలిపినారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో ధరణి దరఖాస్తులను వేగవంతంగా క్లియర్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ధరణి సమస్యలను ఆర్డీవోలు తమ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధరణి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తు దారుల సమస్యలను పెండింగ్లో లేకుండా చూడాలన్నారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకూ ప్రొసీడింగ్ ఆర్డర్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తిరస్కరిస్తే, ఎందుకు రిజెక్ట్ చేశారో తెలుపుతూ రిమార్కులను నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఓపెన్ చేసేందుకు, వాటి పరిష్కారానికి అవసరమైన రిపోర్టులు అప్‌లోడ్ చేసేందుకు ప్రత్యేక లాగిన్‌లో నమోదు చేయాలన్నారు.సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ దరఖాస్తులు, రికార్డులు పరిషరించాలన్నారు. మండలాల వారీగా పెం డింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలపై, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులన్ని పరిశీలించి జీరో స్టేజికి తీసుకురావాలని గడువు విధించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఆర్డీవోలు తహసిల్దార్లు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టుకు భారీగా కృష్ణమ్మ

(మొదటిపేజీ తరువాయి)

విద్యుత్ ఉత్పత్తి కోసం 17,006 క్యూసెక్కుల నీటిని, క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 44 కుడి కాలువ ద్వారా 731 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 820, సమాంతర కాలువల ద్వారా 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8,454 టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు ప్రాజెక్టు నుంచి 2,70,452 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## నేడు దేవరకద్రకు మంత్రులు, ఎమ్మెల్యేల రాక



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** నేడు ఆదివారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే.జి మధుసూదన్ రెడ్డి జిఎంఆర్. నాయకత్వం లోదేవరకద్ర నియోజకవర్గం లోని పలు ప్రాంతాలను టూరిజం హబ్ గా మార్చేందుకు పర్యాటక ప్రాంతాలు గా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా ఇద్దరు మంత్రులు జిల్లా ఇన్చార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ టూరిజం అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి .జూపల్లి కృష్ణారావు. ఉమ్మడి మహబూబ్ నగర్ కు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే జియంఆర్ ఆధ్వర్యంలో స్టడీ టూరిజంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గం లోని పర్యాటక ప్రదేశాలు.భాగంగా కోయిల్ సాగర్.ప్రాజెక్ట్. సరళ సాగర్ .ఇతర టూరిజం. ప్రదేశాలను సందర్శనకు విచేస్తున్నారు.అని దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి తెలిపారు.కావున ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ. మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు. తదితరులు తరలిరావాలని వారికి తెలిపారు.

## విధ్యార్ధినిలకుఅవగాహన కల్పించిన షీ టీం ఇన్చార్జి విజయ లక్ష్మి




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లా షీ టీం ఇంచార్జి విజయలక్ష్మి శనివారం గుడిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన షీ టీంఅవగాహన కల్పించారు సదస్సులో షిటీం ఇన్చార్జి విజయ లక్ష్మీ మాట్లాడుతూ టీసేఫ్అప్ గురించి అవగాహన కల్పించారు, ప్రయాణంలో ఉన్న అమ్మాయిలు ,మహిళలు ఈఅప్‌ని డౌన్లోడ్ చేసుకొని ప్రయాణంలో ఉన్నపుడు తప్పక ఉపయోగించాలి అని వివరించారు. బాధితులు 100 లేదా 8712657676 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కూర్మయ్య, ఉపాధ్యాయులు షీటీం సభ్యులు వెంకటయ్య , భరోసా కో ఆర్డినేటర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను అరికట్టే అధికారి లేరా?

(మొదటిపేజీ తరువాయి)

విధంగా వచ్చే ఆదాయ సంపాదన అధికారుల జేబులోకి వేసుకొని మున్సిపాలిలో నూతన గృహాలను నిర్మించే వాటికి ఎలాంటి అనుమతులు ఇవ్వకపోవడంతో సంబంధిత మున్సిపల్ అధికారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి ఆదాయాన్ని పెంచుకుంటున్నారు తప్ప మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చాల్సిన బాధ్యత అధికారులమైన ఆపై ఉందని ఏ ఒక్క అధికారి తమ బాధ్యతను విధులను గుర్తు చేసుకుంటలేరని ప్రజలు మున్సిపల్ అధికారులపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లంపూర్ మున్సిపాలిటీలోని ఉన్న పది వార్డులలో చాలా చోట్ల మున్సిపాలిటీ అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలను నిర్మిస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని చెప్పవచ్చు. గృహాలు మున్సిపాలిటీలో సంబంధిత అధికారుల అనుమతులతో నిర్మించుకోవలసిన బాధ్యత ఎంతైనా ఆయా లబ్ధిదారులపై ఉన్నది. ముందుగా రెవిన్యూ మున్సిపల్ అధికారులు సమన్వయంతో మున్సిపాలిటీలో ఎక్కడ అక్రమ కట్టడాలు జరుగుతున్నాయి వాటిని పరిశీలించి సంబంధిత వార్డు అధికారులు అక్రమ కట్టడాలు కట్టే వారికి నోటీసులను జారీ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. మున్సిపాలిటీలోని అక్రమ గృహాల కట్టడాలు అనేకం ఉన్న అట్టి వాటిపై సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే కోణంలో అధికారులు ఆలోచిస్తాలేరని ప్రజలు వారిపై మండిపడుతున్నారు. 10 వార్డులలోని ఎవరైనా గృహాలు నూతనంగా నిర్మించుకోవాలంటే సంబంధిత వార్డు అధికారి టి పి ఓ అధికారి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. నూతన గృహం నిర్మించుకునే ముందు మీ సేవలోని ఆన్లైన్లో సంబంధిత రుసుము చెల్లించి టౌన్ ప్లానింగ్ వారి ద్వారా సంబంధిత అధికారికి దరఖాస్తు చేసుకోవలసిన బాధ్యత నూతన గృహం నిర్మించుకునే లబ్ధిదారునికి ఉండాలి. కానీ రాష్ట్రంలోని వేరే మున్సిపాలిటీలో అన్ని అనుమతులతో నూతన గృహాలకు అనుమతులు పొంది ఆ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా పయనిస్తూ ఉంటే జోగులాంబ గద్వాల జిల్లాలోని అల్లంపూర్ మున్సిపాలిటీలో ఆదాయానికి అధికారులే గండి కొడుతు మున్సిపాలిటీ అభివృద్ధికి అడ్డుగా ఉన్నారని ఆరోపణలు వెలువెత్తుతూ ఉన్నాయి. గృహాలు నిర్మిస్తున్నారు అనుమతులు మాత్రం గాలికి వదిలేస్తున్నారు... అలంపూర్‌మున్సిపాలిటీలో నూతన గృహాలను లబ్ధిదారులు కోకోల్లగా నిర్మిస్తున్నారు. కానీ నూతనంగా నిర్మించే గృహాలకు మునిసిపల్ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తమకు ఇష్టం వచ్చినట్లు గృహాలను నిర్మించుకుంటూ పోతున్నారా తప్ప నిర్మించే గృహాలకు సంబంధిత రుసుమును చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తమవంతుగా సహకారాలు అందివ్వాలని ఆలోచన సంబంధిత నూతన గృహాలు నిర్మించే లబ్ధిదారులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేకపోవడం చాలా దారుణం అని ప్రజలు నూతన గృహాలు నిర్మించుకునే వారిపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు మామూలు ఇచ్చి గృహాలు నిర్మించుకో అనే సామెతను కొంతమంది మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టిస్తున్నారని సందర్భంగా చెప్పవచ్చు. సంబంధిత అధికారులు కూడా మా జేబులోకి ఎంత వస్తాయి మున్సిపాలిటీ ఆదాయానికి ఎంత గండి కొట్టాలనే తాపత్రయం తప్ప అధికారులు తమ విధులను నిర్వర్తిస్తూ పోతున్నారని ఆవేదన ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఏది ఏమైనా సంబంధిత మున్సిపాలిటీలో నూతన గృహాలకు మున్సిపాలిటీ నుండి అనుమతులు ఇచ్చే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్ అలంపూర్ మున్సిపాలిటీ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్రమ కట్టడాలపై కొరడా రుపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

***నిద్రమత్తులో మున్సిపల్ అధికారులు....*** అల్లంపూర్ మున్సిపాలిటీలో అనుమతులు లేని గృహాల పై కొరడా రుణపించి మున్సిపాలిటీ ఆదాయం సమకూరుద్దామని ఆలోచన సంబంధిత మున్సిపల్ అధికారులకు ఏ కోణంలో లేదని అలంపూర్ ప్రజలు చర్చించుకుంటున్నారు. కేవలం అధికారులు విధులకు వస్తున్నారు తప్ప తమ విధులను తూచా తప్పకుండా అక్రమ అనుమతులు లేని కట్టడాలు ఏ వార్డులలో కొనసాగుతున్నాయో మున్సిపల్ కమిషనర్ పాలకమండలి కౌన్సిలర్లు సంబంధిత వార్డు అధికారులు ,టి పి ఓ, అధికారులు పర్యవేక్షణ చేసి మున్సిపల్ అనుమతులు లేని అక్రమ గృహాల కట్టడాలపై చర్యలు తీసుకోకుండా నిద్రమత్తులో తమ విధులను నిర్వర్తిస్తూ నిద్రపోతున్నారని ఆరోపణలు వారిపై దండిగా వెలువెత్తుతున్నాయి. ఇకనైనా మున్సిపల్ అధికారులు సంబంధిత అలంపూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ అనుమతులు లేని అక్రమ గృహాల కట్టడాలపై కొరడా రులపించి అల్లంపూర్ అభివృద్ధికి ఆదాయం సమకూరుస్తారని చెప్పుకుందాం. ౨ అక్రమ కట్టడాలపై కొరడా రులపిస్తాం... కమిషనర్ సరస్వతి...అల్లంపూర్ మున్సిపాలిటీలో నూతన గృహాలు నిర్మించే లబ్ధిదారులు ఎవరైనా సరే మున్సిపల్ అనుమతులు లేకుండా గృహాలు నిర్మిస్తే అట్టి వారిపై కొరడా రులపించి మున్సిపల్ ఆదాయాన్ని పెంచి అభివృద్ధికి సహకరిస్తాం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి వార్డులో విస్తృతంగా అక్రమ కట్టడాలపై తనిఖీలు చేస్తామని తెలిపారు.

# అక్రమార్కులకు అధికారుల అండదండలు..

- కోర్టు కేసు అంటూ నిబంధనలకు విరుద్ధంగా సర్వే
- బాధితులు నిలదీస్తే కూర్చొని మాట్లాడుకుందాం అంటూ ఉచిత సలహా
- ఇది మహ్మదాబాద్ రెవెన్యూ అధికారుల నిర్వాహకం



**మహ్మదాబాద్ మేజర్ న్యూస్ :** బాధితులకు బాసటగా నిలవాల్సిన అధికారులు అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి అక్రమార్కులు వత్తాసు పలుకుతున్నారు ఎందుకు నిదర్శనం మా మహమ్మదాబాద్ రెవెన్యూ అధికారులను పేర్కొనవచ్చు వివరాల్లోకి వెళ్తే గ్రామం గాదిర్యాల్ గ్రామానికి చెందిన ధ్యానముని చిన్నయ్య. పెంటయ్య. దేవమ్మ. అంజలయ్య. హనుమయ్య. అంజలయ్య లతోపాటు 8 మందికి సర్వే నంబర్ లో 207 5 ఎకరాల 10 గుంటలు భూమి ఉంది అయితే ఇలాంటి సంబంధంలేని అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులు కృష్ణయ్యలు అంజలయ్య తమకు 33 గుంటల భూమి రావాలని కోర్టులో కేసు వేశారు ఈ విషయం తెలుసుకున్న అసలు పట్టదారులు ఈ భూమికి తామే వారసులమంటూ తిరిగి కోర్టులో కేసు వేశారు ఇది ఇలా ఉండగా గుంటలు కావాలంటూ మాపై కోర్టులో కేసు వేశారు ఇది ఇంకా పెండింగ్ లోనే ఉంది కానీ కోర్టులో కేసు ఉన్నా కూడా మహ్మదాబాద్ రెవెన్యూ అధికారులు డిటీ చంద్రశేఖర్లు సర్వేర్ గోపాల్. వీఆర్ఏ మరియు ఇతర సిబ్బంది వచ్చి శనివారం నాడు ఆ సర్వే నెంబర్లు సర్వే చేశారు బాధితులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఏకపక్షంగా వచ్చి కోర్టు కేసు అని సర్వే చేయాలనే ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా శనివారం సర్వే చేశారు ఈ విషయం బాధ్యతలకు తెలియడంతో వారు నిలదీయగా సోమవారం నాడు రండి కూర్చొని మాట్లాడుకుంటాం అంటూ మాట్లాడుకుందాం అంటూ ఉచిత సలహా ఇచ్చారు కోర్టు కేసు ఉండగా సంబంధిత అధికారులు బాధ్యతలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై నిజమైన బాధితులకు అన్యాయం చేస్తున అన్యాయం చేస్తున్నారంటే బాధితులు వాపోయారు ఈ విషయంలో అధికార తీరుపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయం తాసిల్దార్ నీ వివరణ కోరగా సోమవారం రండి కూర్చొని మాట్లాడుకుందాం అని అన్నారు.

## క్రీడల్లో బాలికలు రాణించాలి : కేంద్రస్థాయి ఆర్డిటి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన బాలికలు



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామీణ స్థాయిలో బాలికలు క్రీడల్లో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బాలస్వామి, లింగాల హై స్కూల్ హెచ్ఎం బషీర్ అహ్మద్ అన్నారు. ఆర్డిటి ఆధ్వర్యంలో లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల క్రీడా ప్రాంగణంలో అండర్ 16 ,అండర్ 14 విభాగాలలో బాలికలకు అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ బాలికల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పోటీలకు గాను లింగాల, కొల్లాపూర్ బల్మూరు మండలాల నుంచి 8 పాఠశాలలకు చెందిన 105 మంది బాలికలు వివిధ క్రీడా విభాగాలలో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అండర్ 16 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో నందిని జడ్పీహెచ్ఎస్ బల్మూర్, స్వప్న నార్లాపూర్ ఆశ్రమ పాఠశాల, 200 మీటర్ల విభాగంలో దివ్య చెంచుగూడెం, నికిత జడ్పీహెచ్ఎస్ కొండనాగుల, లాంగ్ జంప్ యందు నిఖిత జెడ్పిహెచ్ఎస్ కొండనాగుల, సునీత కేజీబీవీ లింగాల, షాట్ పుట్ లో సరిత జడ్పిహెచ్ఎస్ లింగాల, సంజన కేజీబీవీ బల్మూర్ క్రీడాకారుణీలు చక్కటి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి మొదటి రెండు స్థానాలు నిలిచారు. అండర్ 14 విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో జ్యోత్న్న జడ్పీహెచ్ఎస్ కొండనాగుల, శ్రీవాణి కేజీబీవీ లింగాల, లాంగ్ జంప్ లో భువనేశ్వరి కేజీబీవీ లింగాల, శ్రీవాణి జడ్పిహెచ్ఎస్ అంబటిపల్లి, షాట్ పుట్ లో జోష్న జడ్పీహెచ్ఎస్ కొండనాగుల, వైష్ణవి కేజీబీవీ బల్మూర్ క్రీడాకారుణీలు ప్రతిభ కనబరిచి మొదటి రెండు స్థానాలు నిలిచారు. ఈ సందర్భంగా ఆర్డిటి టీం లీడర్ రాధ మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారుణీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలో ఆర్డిటి కేంద్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. విజేతలకు మెమొంటో లు గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిబ్బంది సయ్యద్ బాషా, సురేంద్ర, కృష్ణ, రాముడు ,వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలి : కమిషనర్‌కు ఫిర్యాదు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణానికి చెందిన పర్వపాకుల శేఖర్, సైదులు యాదవ్ శనివారం మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కుర్మిద్ద రోడ్డు గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వెనకాల సర్వేనెంబర్ 746 ఈ /1లో బీఆర్ఎస్ నేత, ఓ కౌన్సిలర్ భర్త అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి విక్రయించారని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, గత మూడు నెలల నుండి ఆ వెంచర్ లో ప్లాట్ల రాళ్లు తొలగించడం, ప్లాట్ల రాళ్లు పాతడం పై పలు అనుమానాలకు దారి తీస్తున్నారు, అధికార పార్టీ నేత, అధికారుల కను సన్నల్లోనే సదరు వెంచర్ బాగోతం నడుస్తుందని తీవ్రంగా మండిపడ్డారు, అక్రమాలను అరికట్టి ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారులు అధికార పార్టీ నేతలకు వంత పాడుతూ అక్రమాలను ప్రోత్సహించడం ఏమిటని ప్రశ్నించారు, ఇప్పటికైనా అక్రమ వెంచర్ లొ పాతిన ప్లాట్ల రాళ్లను వెంటనే తొలగించాలని కమిషనర్ కు విన్నవించారు, లేనియెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు, ప్రజలతో కలిసి వెంచర్లలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు, వినతి ఇచ్చిన వారిలో ఖాదర్, జగన్ తదితరులు ఉన్నారు.

## రైతులందరు రైతు భీమా చేసుకోవాలి



**ఐజ మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులందరూ రైతు బీమా చేసుకోవాలని మూడు రోజులు మాత్రమే సమయం ఉందని వ్యవసాయ విస్తరణ అధికారి లోకరాజు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఉత్తనూరుక్లస్టర్‌లోని సంక పురం, ఈడీగోనిపల్లి, ఉత్తనూరు గ్రామాల రైతులకు వ్యవసాయ శాఖ తరుపున స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి రైతు భీమా గూర్చి రైతులకు సంకపురం గ్రామ పంచాయతీ దగ్గర రైతులకు చెప్పడం జరిగింది. రైతు భీమాకి కావాల్సిన పత్రాలు పొలం పాసు పుస్తకం రైతు ఆధార్ కార్డు నామినీ ఆధార్ కార్డు తీసుకొ ని వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా వ్యవసాయ కార్యాలయంలో ఇవ్వాలని అన్నారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా నియామకమైన సుధాకర్ను సన్మానించిన పద్మశాలి సంఘం నేతలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ ప్రభుత్వం న్యాయవాది( ఏ జి ఎ ి ) ిా నియామకమైన పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గంజి సుధాకర్ను శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ఉన్నతమైన పదవులు ఇంకా ఎన్నో చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి కోట కిషోర్, నాయకులు మేకల సత్యనారాయణ, గుర్రం మల్లికార్జున్, గంజి రమేష్, శ్రీనివాసులు, మాకం సైదులు, క్యామ శేఖర్ ,నామని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జనాభా దామాషా ప్రకారం కేటాయించాలి

**- ఎమ్మార్ పిఎస్ సీనియర్ నాయకులు బోయపల్లి నర్సింహులు**



**పాలమూరు మేజర్ న్యూస్ :** జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సామేల్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళా భవన్లో నిర్వహించిన అసంఘం సీనియర్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ లో మాదిగల శాతం ఎక్కువగా ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వేసిన కమిటీ జాబితాను తొలగించాలన్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు బోయపల్లి నర్సిములు ,ఎం ఈ ఎఫ్ జాతీయ కమిటీ సీనియర్ నాయకులు ఎనుముల వెంకటస్వామి, జుట్ల రవికుమార్, రిటైర్డ ఉద్యోగి సత్యనారాయణ, కొత్తపల్లి కృష్ణ, బూడిద మొగులయ్య పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ వడ్డీల వైపు చూడొద్దు..

**- ఒక అయిజ పట్టణంలోని కోట్లు కొల్లగొట్టిన మాయగాళ్లు**

**- సిబిఐతో విచారణ చేపట్టాలి అంటున్న ప్రజలు - విచారణ చేపట్టిన పోలీసులు**






**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ పట్టణంలో తహశీల్దార్ ఆఫీస్‌కు కూత వేటు దూరంలో ప్రైవేట్ లిమిటెడ్ పేరుమీద గుజరాత్ రాష్ట్రానికి చెందిన 25 సంవత్సరాల యువకుడు రియల్ ఎస్టేట్ కంపెనీ అని హంగు ఆర్భాటలతో అయిజలోని కొంతమంది బడా బాబుల వ్యక్తుల సహకారంతో అడ్రస్ ద్వారా ఆఫీస్‌ను పెట్టి అతి తక్కువ రోజులలో ప్రజల నుంచి కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. కేవలం 3 నెలల వ్యవధిలో 25 నుంచి 50 కోట్లకు పైగా వసూలు చేసారని గుసగుసలు.. ప్రజల నుండి ఆ కంపెనీలో పెట్టుబడుల పై తిరస్కరించిన వారి నుంచి సమాచారం సేకరించగా.. ఒక లక్ష రూపాయలు జమ చేస్తే ప్రతి నెల 40వేల రూపాయలు 5 నెలల పాటు ఇస్తారు. (40 రూపాయల వడ్డీ చొప్పున) 10 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే నెలకు 4లక్షలు ఇవ్వడం ఐదు నెలలపాటు.. షూరిటీ లేకుండా అలా ఇస్తారు.. 10లక్షలు పెట్టుబడి పెట్టె కస్టమర్ షూరిటీ కావాలంటే కస్టమర్కు పోస్ట్ డేటెడ్ చెక్స్ ఇస్తూ అయిజ పట్టణానికి సుదూర ప్రాంతంలో ఉన్న ప్లాట్ ను తక్కువ ధరలో ఉన్న రిజిస్ట్రేషన్ చేస్తా మంటారు.. అందుకు కంపెనీ ప్రతి నెల4లక్షలు జమ అయ్యే చెక్కు లను పెట్టిబడి పెట్టిన వారికి తీరిగి ఇస్తారు.. పెట్టుబడి పెట్టె వారిని తీసుకు వస్తే వారికి కూడా కమిషన్ ఇస్తామంటారు కంపెనీ ప్రతినిధులు.. ప్రస్తుతం ఈజీ మనీకి అలవాటు పడినవారు పెట్టుబడును పెడుతున్నారు... వారి నుండి కస్టమర్లను చేర్పించే ప్రయత్నం చేస్తున్నారూ.. ఇక్కడే కొసమెరుపు.. గడువు తీరిన తర్వాత ఇస్తారనే గ్యారంటీ లేదు.. ఈ మధ్యనే కర్ణాటక రాష్ట్రం లోని రాయచూరులో ధర్వేష్ కంపెనీ ద్వారా డబ్బులు ఎక్కువ వస్తాయని భారీగా అక్కడి ప్రజలు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టగా దాదాపు 500 కోట్ల రూపాయలతో బోర్డ్ తిప్పేసిన వైనం..పేద, మధ్యతరగతి ప్రజలంతా రూ.10,000 నుంచి రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టిన డబ్బు ఆసక్తిని రేకెత్తించిందని పోలీసు వర్గాలు తెలిపాయి. కంపెనీలో 10 వేల మందికి పైగా పెట్టుబడులు పెట్టారని.. నిందితులను అరెస్టు చేసిన తర్వాతే మోసం విషయం పూర్తిగా వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు రాయచూరులో ఏడు మంది ఆత్మహత్యకు పాల్పడ్డారు.. ఈ సంఘటనను తీవ్రత దృష్ట్యా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీఈడీకి బదిలీ చేసింది..అలాంటి సంఘటనలు మన అయిజ ప్రాంతంలో జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి.. రాయచూరు జిల్లాలో జరిగిన సంఘటనలను మరువకముందే.. సరిహద్దు ప్రాంతమైన అయిజలో తక్కువ రోజులలో ఎక్కవ లాభాలు వస్తాయని కొంతమంది వ్యాపారస్తులు ఇప్పటికే భారీగా పెట్టుబడి పెట్టి లాభాలు అర్జించినట్లు ఎక్కడైనా పదిమంది గుమ్మి కూడిన ఇదే చర్చ.. వారి ద్వారా మరింత మంది పెట్టుబడి పెట్టెలోపు ఆ కంపెనీ పై సమగ్ర విచారణ జరిపి ప్రజలు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.. ఇందులో బడా బడా వ్యాపారస్తులు ముందస్తుగా పెట్టుబడి పెట్టి ముందస్తు లాభాలు అర్జించి.. చివరకు బలయేది మధ్యతరగతి కుటుంబాల మాత్రమే.. వారి అవసరాలను ఆసరాగా చేసుకుని మధ్యతరగతి కుటుంబాల భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి కంపెనీలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా సిఐడి దర్యాప్తు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు..సరిహద్దు ప్రాంతాల్ని టార్గెట్ చేస్తున్నారు. పెట్టుబడులు పెట్టిన వారు ఇప్పటివరకు బయటకు రాకపోవడం కొసమెరుపు. దీనిబట్టి బడా బడా వ్యాపారస్తులే పెట్టుబడులు పెట్టారని.. సామాన్యులు లేకపోవడంతో కొంత ఉపశమనంగా భావించవచ్చని ఆనోట ఈనోట చర్చలు కొనసాగుతున్నాయి.

## వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

**- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ శేఖర్ గౌడ్,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు**




**కృష్ణ మేజర్ న్యూస్ :** ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పై ఆగస్టు 1 గురువారం సుప్రీంకోర్టు తీర్పు ఓ చారిత్రాత్మకమైనదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ శేఖర్ గౌడ్,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. శనివారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం ఆరుగురు న్యాయమూర్తులు ఎస్సీ వర్గీకరణ కై ఇచ్చిన తీర్పు పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశాబ్దాలపాటు చేసిన పోరాటం ఫలించిందని, కేంద్ర బిజెపి ప్రభుత్వంతో ఎస్సీల 30 ఏళ్ల కల నెరవేరిన శుభవేళ అని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో కృషి చేశారని సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగను గత ప్రభుత్వాలు మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ ఇచ్చిన మాట నిలుపుకున్నదని దేశ అభివృద్ధి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. ఈ వర్గీకరణ తీర్పు దేశచరిత్రలో నిలుస్తుందని ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణను ధర్మాసనం ఆమోదించి రాష్ట్రాలకు ప్రాధాన్యత సూచించటంతో సామాజిక వర్గాల అభ్యున్నతికి మేలు జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ, కేంద్ర మంత్రులు అమిత్ షా ,కిషన్ రెడ్డి , బండి సంజయ్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులనుఅభినందించిన మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల 4వ తరగతి విద్యార్థులు యశ్వంత్ గౌడ్, తిరుమలేష్ జూన్ 29న నారాయణపేట జిల్లా స్టేడియం గ్రౌండ్ లో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పాఠ శాలల ఎంపికలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికై, జూలై 11, 12 తేదీలలో హైదరాబాద్ హాకీంపేట క్రీడా పాటశాలలో జరిగిన, రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలలో పాల్గొని, 9 క్రీడాంశాలలో క్రీడా ప్రతిభను చాటి యశ్వంత్ గౌడ్ హకీంపేట క్రీడా పాఠశాలకు తిరుమలేష్ కరీంనగర్ క్రీడా పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయురాలు, క్రీడలకు ప్రోత్సహించిన బి. దీప తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైన యశ్వంత్ గౌడ్, తిరుమలేషులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, వాకిటి కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసులు, రాజుగౌడ్, ఉపాధ్యాయులు బి. దీప, విశాలాక్ష్మి ,శశిరేఖ హాస్టల్ వార్డెన్ ఎండి అఫ్జల్ విద్యార్థులను అభినందించి, ఘనంగా సన్మానించారు. జాతీయస్థాయి ఖో ఖోలో వెండి పతకము సాధించిన క్రీడాకారిని, విద్యార్థులను క్రీడల వైపు మళ్ళించిన బి. దీప మాట్లాడుతూ మక్తల్ ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి. గోపాలం, కోచులు అమ్రేష్ ,రమేష్ దగ్గర మక్తల్ స్టేడియం గ్రౌండ్లో పది రోజులు మెరుగైన శిక్షణ పొంది, క్రీడ పాఠశాలకు విద్యార్థులు ఎంపికైనట్లు, శిక్షణనిచ్చిన పీఈటీలకు బి. దీప కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థులకు నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాణ్యత మైన విద్యను, పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వము ఉచితంగా అందిస్తూ, జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో పాల్గొనే విధంగా మెరుగైన శిక్షణ అక్కడ ఇస్తారని, మా విద్యార్థులు అదృష్టవంతులని ,గత సంవత్సరం కూడా ఉపేందర్ అనే విద్యార్థిని క్రీడా పాఠశాలకు పంపినానని ఆమె ఆనందాన్ని వ్యక్తపరిచారు. క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను గ్రామ ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు అభినందించారు.

## స్వచ్ఛదనం పచ్చదనం



**కృష్ణ మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పూర్తి స్తాయిలో నిర్వహించాలని ఎంపీడీవో జానయ్య తెలిపారు. శనివా రం మండలంలోని గుడేబల్లూర్ లో గ్రామ స్థాయిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన పలు అంశాలపై లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేసి ఎంపీడీవో అవగాహన కల్పించారు. ఐదు రోజుల పాటు ప్రతి వార్డుల్లో నీటి సరఫరా, మురికి కాల్వలు, నీటి నిల్వ ప్రాంతాలు శుభ్రం చేయడం, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు చేపట్టబోయే పనులపై దృష్టి సారించాలని సలహాలు, సుచనలు ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా, అంగన్వాడీ టీచర్లు, వెలుగు సిసిఎస్, పంచాయతీ కార్యదర్శి, ఎస్ హెచ్ జి, వివో ఏ, ఏఎన్ఎం, ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద పీడీయస్ యూ ధర్నా



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద పీడీయస్ యూ ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ లపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న 4500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీయస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్, జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్, జిల్లా కార్యదర్శి అజయ్, శేఖర్, వెంకటేష్, బాలు, క్రిష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్గీకరణ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యం

### - జనసేన జిల్లా కోఆర్డినేటర్ ముకుంద నాయుడు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వర్గీకరణ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యం అవుతుందని జనసేన జిల్లా కో ఆర్డినేటర్ ముకుంద నాయుడు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు 30 ఏళ్ళ వారి పోరాటానికి న్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యం నెరవేరుతుందని కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టుకు తెలిపిందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గతంలో వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటూ పేర్కొన్నారని తెలిపారు.

## నూతన ఎమ్మార్వోను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**వందనాపురం (కొత్తకోట), మేజర్ న్యూస్ :** కొత్తకోట మండలానికి బదిలీపై వచ్చిన నూతన తహసిల్దార్ వెంకటేశ్వర్లు ను పామాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గులాబీ గోవిందు ,గా గ్రామ నాయకులు ఈశ్వర్ సాగర్, తప్పెట నాగరాజులు పాల్గొన్నారు.

# ఈ మేడం మాకొద్దు..



- కలెక్టర్ రావాలి.. న్యాయం చేయాలి..
- కస్తూర్బా పాఠశాల ఎస్ఓ నిర్వాకంపై విద్యార్థుల ఆందోళన
- మహబూబ్‌నగర్ - తాండూర్ రహదారిపై విద్యార్థుల రాస్తారోకో
- ఎస్ఓను వెంటనే తొలగించాలి

**కోస్గి మేజర్ న్యూస్:** కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ (ఎస్ ఓ) వ్యవహరిస్తున్న తీరుపై పాఠశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. శనివారం మండల పరిధిలోని నాచారం కస్తూర్బా విద్యాలయంలో ని విద్యార్థినిలు మహబూబ్ నగర్ తాండూరు ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. కస్తూర్బా లో ఎస్ ఓ గా విధులు నిర్వహిస్తున్న విజయ విద్యార్థులను సరిగ్గా పట్టించుకోవడం లేదని,భోజనం కూడా సరిగ్గా పెట్టడం లేదని విద్యార్థులు వాపోయారు. నేటి వరకు పాఠ్య పుస్తకాలు ఇవ్వలేదని విద్యార్థులు తెలిపారు. అన్నంలో పురుగులు వస్తున్న పట్టించుకోవడంలేదని, మెను ప్రకారం భోజనం పెట్టకుండా తాను ఏది చెబితే అదే వండుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో సుమారు 200 వందల మంది విద్యార్థులు ఉన్నప్పటికీ సరైన సౌకర్యాలు లేక సర్దుకుపోవాల్సి వస్తుందని, ఎస్ఓకు చెప్పిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు తెలిపారు. వారాంతంలో తమ తల్లిదండ్రులు వచ్చిన వారిని కలవనియడం లేదని తెలిపారు. ఎస్ఓ వ్యవహరిస్తున్న తీరుతో తాము చదువు పై దృష్టి పెట్టలేక పోతున్నామని అన్నారు.కలెక్టర్ మేడం వస్తేనే మాకు న్యాయం జరుగుతుందని, మేడం వెంటనే రావాలని విద్యార్థినిలు పట్టుబట్టారు.సుమారు 2 గంటలపాటు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన అమ్మాయిలు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంకు చేరుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ పద్మ నళిని విద్యార్థినిలతో మాట్లాడారు. కస్తూర్బా ఎస్ ఓ తీరుపై సమగ్ర విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లిపోయారు.గత కొన్నాళ్లుగా ఒకే దగ్గర పని చేయడంతో ఎస్ ఓ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శాంతినికేతన్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని న్యూటౌన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న శాంతినికేతన్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని %ణ×జూ% కార్యలయం ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, అఫిలేషన్ మరియు ఎన్ఓసి అనుమతులు లేకుండా విద్యార్థులకు మాయమాటలు చెప్పి గత సంవత్సరం అడ్మిషన్ చేసుకున్నారని అన్నారు.విద్యార్థులు వాస్తవం తెలుసుకొని సెకండియర్ వేరే కళాశాలకు వెళుతున్న విద్యార్థులకు టీసీలు ఇవ్వడం లేదని ఆరోపించారు.విద్యార్థులకు సరైన బోధన అందక తినడానికి మెస్ సరిగ్గా లేక పడుకోవడానికి హాస్టల్ సరిగా లేనందువలన విద్యార్థులు వేరే కళాశాల కు వెళ్తున్నారని తెలిపారు కళాశాల యజమాన్యం విద్యార్థులపై అసభ్యంగా మాట్లాడుతున్నారని తెలిపారు.ఆ కళాశాల విద్యార్థులకు టీసీ లు ఇవ్వాలని నెల నుండి అడిగిన ఇవ్వడం లేదని అన్నారు. %ణ×జూ% చెప్పిన శాంతినికేతన్ కళాశాల యజమాన్యం పట్టించుకోవడం లేదని తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని డీఏఈఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. %ణ×జూ% స్పందిస్తూ రెండు రోజుల్లో టీసీలు ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించాలని అన్నారు రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు. నందు. ఈశ్వర్. నాయకులు. ఈశ్వర్. బన్నీ. శివ శ్రీశాంత్. మణికంఠ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ బీజేపీ నాయకులు శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాం ఆధ్వర్యంలో గత మూడు శతాబ్దాలుగా పోరాటం చేస్తున్న సమస్యపై మంద కృష్ణ మాదిగ పోరాటం చేస్తున్న విశ్వరూప్ మహాసభలో నరేంద్ర మోడీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ రెండు నెలల లోపు చేయడం గర్వకారణంగా ఉందని పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము తెలిపారు . నరేంద్రుని మాట వచ్చిందంటే ఖచ్చితంగా అమలు చేస్తానని తెలిపారని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగారంటీలు అని చెప్పి అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత ఇంతవరకు ఒక్కటీ కూడా అమలు కాలేదని అన్నారు. మహిళలకు గృహలక్ష్మి సిలిండర్లు ఇవ్వలేదని, రేషన్ కార్డులు ఇస్తానని చెప్పి ఈరోజు ఆరోజు అని కాలయాపన చేయడం కాంగ్రెస్ వాళ్లకే వస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్ ,జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి సుమిత్రమ్మ, రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు,జిల్లా కార్యదర్శి రామ్మోహన్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, బిజెపి ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు నారాయణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం ,బిజెపి సీనియర్ నాయకులు బి సుబ్రహ్మణ్యం,జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, బిజెపి సీనియర్ నాయకులు బాలస్వామి, కిసాన్ మోచ జిల్లా కార్యదర్శి జ్ఞానేశ్వర్ జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ నరసింహ, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పెద్దమారు రాము,ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఖలీల్, పట్టణ కార్యదర్శి కడ మంచి శివ, బిజెపి నాయకులు నవీన్,బిజెపి సీనియర్ నాయకులు పెద్దపులి కిరణ్,బిజెపి నాయకులు రాములు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు ప్రయోజనం

### - జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుగల్ల సాయిబాబా



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణ వల్ల మాదిగ, మాదిగ ఉప కులాలకు ఎంతో మేలు జరుగుతుందని, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తాయని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్సీ సెల్ మారుగళ్ల సాయిబాబా అన్నారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చడంతో పాటు సీట్లు పంచుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా మాదిగ హక్కుల కొరకు , ఏబిసిడి వర్గీకరణకు ఎంతో మంది పోరాటం చేశారన్నారు.గతంలో నేను ఒక మాదిగ బిడ్డగా పోరాటం చేయడం గర్వంగా ఉందన్నారు .విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉపకులాలకు ప్రయోజనం చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఏబీసీడీ వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందనిముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేయడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో కొనసాగుతోన్న ఉద్యోగ నియామకాలలో మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని సీఎం చెప్పడం గొప్ప విషయమన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహకు ఎస్సీ మాదిగ మాదిగ ఉపకులాల తరఫున మహబూబ్నగర్ జిల్లా దళిత్ కాంగ్రెస్ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, శంకర్ , యాదయ్య , మల్లేష్, యాదయ్య, కేశవులు, మల్లికార్జున పాల్గొన్నారు.

## పేటలో విస్తృతంగా వాహనాల తనిఖీ : పోలీసులు



**నారాయణపేట మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఏ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని, తొందరపాటుతనంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వాహనాలు నడిపే సమయంలో తగిన పత్రాలు కలిగి ఉండాలని కోరారు. వాహనాలకు నెంబర్ పెట్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



**ధరూర్ మేజర్ న్యూస్ :** ధరూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 3 లో సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో తల్లిపాల వార్షికోత్సవాల సందర్భంగా పిల్లలకు తల్లిపాల కంటే శ్రేష్టమైనవి సృష్టిలో ఏమి లేవు కాబట్టి తల్లిపాలు బిడ్డకి రెండు సంవత్సరాల వరకు కంపల్సరీ ఇవ్వాలని సూచించారు శిశువుకు సంపూర్ణ ఆరోగ్యంగా రోగ నిరోధక శక్తిని పొందాలంటే తల్లిపాలు పట్టించాల్సిందేనని తల్లి పాలతో బిడ్డకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని వాటిలో ఉన్న పోషకాలు విశిష్టతలను ప్రతి ఒక్కరికి తెలియజేసేలా వివరించారు అంగన్వాడీ టీచర్స్ వీరమ్మ, రజియా వజ్రమ్మ జయమ్మ పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి లేదా సరళీకృతం చేయాలి

### - బిబిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్



**నారాయణపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వెంటేనే ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని లేదా సరళీకృతం చేయాలనీ నారాయణపేట జిల్లా బిజెపి అధికార ప్రతినిధి,మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.దాదాపు 15 ఏళ్ల కింద ఎందరో ప్లాట్లు కొన్నారని తెలిపారు వాటిని క్రమబద్ధీకరించేందుకు గత ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ ను తీసుకువచ్చింది అని తెలిపారు.అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు.నేడు ముఖ్యమంత్రి అయిన తరువాత ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేయకుండా జిల్లాల వారీగా కమిటీలను వేసి ప్లాట్లు కొన్నవారిపై మరింత భారం మోపేందుకు పూనుకున్నారని విమర్శించారు.అప్పట్లో వ్యతిరేకించి ఇప్పుడు అమలు చేయడానికి పూనుకోవడం విడ్డూరమని అన్నారు.వెంటనే ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని లేదా సరళీకృతం చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి






**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముడుమాల్ గ్రామంలో శనివారం బీటీఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. గ్రామంలోని జడ్పీ, ప్రాథమిక పాఠశాల, శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో అరటి ,కొబ్బరి, పనస ,బిల్వపత్రి, లక్ష్మణ 70 రాకాల మొక్కలను నాటారు. నాటిని మొక్కలను ప్రతి ఒక్కరూ సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిటిఎం ఫౌండేషన్ చైర్మన్ తిమ్మయ్య, సభ్యులు రవికుమార్, వెంకటేష్, లింగప్ప ,చెన్నయ గౌడ కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శేఖర్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ ఉపాధ్యాయులు రాధ రాణి,లక్ష్మీనారాయణ ,కురుమన్న శ్రీనివాసులు, చక్రపాణి, నాగిరెడ్డి ,రామప్ప , నరసింహ ,మల్లేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# 3వ జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

### - పెండింగ్ కేసులను రాజి మార్గం ద్వారా పరిష్కరించుకోండి - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఈ నెల 14వ తేదీన జరగనున్న 3వ జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, కక్షిదారులు విధిగా హాజరుకావాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్ డి రాజేష్ బాబు అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో పోలీస్, రెవిన్యూ, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి డి రాజేష్ బాబు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో సివిల్ కేసులు 6482, క్రైమ్ కేసులు 7668 కేసులు ఉన్నాయని, వీటిని చాలావరకు పరిష్కరించేందుకు వివిధ శాఖల అధికారులు అందరూ చొరవ తీసుకోవాలని సూచించారు. కక్షిదారులు మూడవ జాతీయ లోక్అదాలత్‌కు విధిగా హా జరయ్యేలా ప్రయత్నం చేయాలని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. లోక్ అదాలత్‌లో పలు రకాల కేసుల పరిష్కారం కోసం అవకాశం ఉంటుందని, ఈ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి కేసుల నుండి ప్రజలకు ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఆగస్టు 14వ తేదీన నిర్వహించే మూడవ జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకొని వివిధ కేసుల్లో ఉన్న కక్షిదారులు కేసుల నుండి ఉపశమనం పొందాలని ఈ సందర్భంగా జిల్లా జడ్జి రాజేష్ బాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ సేల్ జడ్జి సబిత, న్యాయమూర్తులు ఎన్ శ్రీనిధి, మౌనిక, మమత రెడ్డి, అదనకు ఎస్పీ రామేశ్వర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, న్యాయవాదులు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం చేయాలని జ్యోతిబాపూలే, సాహు మహారాజ్ విగ్రహాలకు వినతి పత్రాలు

### - 45 శాతం రిసర్వేషన్ కల్పించాలి - బిసి భవనాలు నిర్మించాలి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్ ఆవరణలోని మహాత్మ జ్యోతి రావు పూలే, సాహూ మహారాజ్ చిత్రపటానికి జిల్లా బీసీ మేధావుల సంఘం అధ్యక్షుడు పాండురంగం, ప్రధాన కార్యదర్శి నందేల్లి ప్రభాకర్, సలహాదారు వై అంజయ్య యాదవ్ ల సమక్షంలో వినతి పత్రం ఇచ్చారు. ఎన్.ప్రభాకర్ మాట్లాడుతూ, దేశంలో 60% పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు భారతదేశపు గడ్డపైన నివాసిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. బీసీ విద్యార్థుల భవిష్యత్తును నిండుగా మంచుతున్నారని అన్నారు. బీసీలకు రావాల్సిన సంక్షేమ పథకాలు అంతంత మాత్రమే ఇచ్చి ఇవ్వనట్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ 45% పైగా అమలు చేయాలని అన్నారు. బీసీ మేధాల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జి. పాండురంగం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో బీసీ భవనాలను అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ,సాహూ మహారాజ్ విగ్రహాలను ప్రతి మండల కేంద్రాలలో ఏర్పాటు చేయాలని అన్నారు. బీసీలకు రావలసిన నిధులను ఎక్కువ మొత్తంలో కేటాయించాలి అన్నారు. బీసీ కులాలకు రాజకీయంగా, కార్పోరేషన్ చైర్మన్లుగా,బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి మహిళ అధ్యక్షురాలు వనజ, స్వప్న, వెంకట్రాముడు ,టి. భాస్కరయ్య, రామచందర్ జి ,మల్లికార్జున్ ,శాంతి, సుశీల ,రుక్మిణి పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని పిఎసిఎస్ లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువులు విత్తనాలు మరియు పురుగుమందుల దుకాణాన్ని నూతనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఎరువులు విత్తనాలు మరియు పురుగుమందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. నర్వ మండలానికి ఎంతో చేయాలనే కృషి తపన నాలో ఉన్నదని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. రైతులు పంటలు పండించుకొని అభివృద్ధి చెందుతూ రైతు కళ్ళలో ఆనందం చూడాలని ఉందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. నర్వ మండలానికి ఎంతో అభివృద్ధి చేయాలని ఉందని కావున ముందుకు సాగే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, శరణప్ప, సిద్ధార్థ రెడ్డి, కృష్ణారెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, మాదిరెడ్డి రవీందర్ రెడ్డి, బీసం రవికుమార్, వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయులపై సీఎం చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రైవేట్ ఉపాధ్యాయులపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టీపీటీఫ్ )నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీనగర్ క్రీడా మైదానంలో పదోన్నతలు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన వారని పేర్కొనడం శోచనీయమన్నారు. రాష్ట్ర టీపిటిఎఫ్ కమిటీ మేరకు శనివారం అచ్చంపేట పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు అందుకోకుండా విద్యార్థులకు న్యాయమైన విద్యను అందిస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులను కించపరచడం తగదన్నారు. రాష్ట్ర సాధనతో పాటు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో ప్రైవేటు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పత్రిక సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు : బీసం చెన్నయ్య సాగర్



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో నర్వ ప్రాథమిక సహకార పరపతి సంఘం నందు ఫర్టిలైజర్ మరియు పెస్టిసైడ్స్ మందుల దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మరియు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ హాజరై మండలంలోని చేసిన పలు అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ, రాబోయే రోజుల్లో నర్వ మండలాన్ని అన్ని విధాలుగా అబివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని. ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ గురించి పలు సూచనలు చేశారు. పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ మాట్లాడుతూ కేంద్రం నుంచి వచ్చే నిధుల గురించి వివరించారు ఆ తరువాత మందుల దుకాణాన్ని ప్రారంభించారు. పక్కనే ఉన్న శిలాఫలకాన్ని ఓపెన్ చేయడానికి వచ్చేసరికి స్థానిక నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ పేరు ఉన్నందువలన స్థానిక బిజెపి నాయకులు శిలపలకాన్ని ఓపెన్ చేయనీయకుండా డీకే అరుణమ్మని అక్కడి నుంచి తీసుకువెళ్లారు. గత 35 సంవత్సరాల నుంచి నర్వ మండలంలో ని ఏ కార్యక్రమం చేసిన ఏ ప్రారంభోత్సవానికైనా అధికారంలో ఉండే మండల అధ్యక్షుని పేరు శిలఫలకాల పైన పేరు పెట్టడం సాంప్రదాయం ఇప్పుడు ఉన్న రాజకీయాలలో స్థానిక బిజెపి పార్టీ నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి శిల ఫలకం పైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేరు చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డం పడుతూ ఆయన యొక్క అహంకారం తో ఎంపీ ని అక్కడి నుంచి తోలుకపోవడం జరిగింది. నర్వ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక సమావేశం ద్వారా ఆయన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ పత్రిక సమావేశంలో జిల్లా నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
4 ఆగస్టు 2024

## ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి - కలెక్టర్ విజయేందిర బోయి

**పాలమూరు మేజర్ న్యూస్ :** ధరణి లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని కలెక్టర్ వి జయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ధరణి దరఖాస్తుల పెండింగ్ పై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, సి.సి.ఎల్. నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి కేసులు పెండింగ్ లేకుండా వచ్చిన రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని, దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తె అందుకు గల నిర్దిష్టమైన కారణాలను చూపిస్తూ తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీఓ, తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ధరణి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, సక్సెషన్, మ్యూటేషన్ లాగిన్ లో పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, ఆర్డీవో నవీన్, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## తోటి ఉద్యోగి కోసం మౌనం పాటించిన ఉపాధి హామీ ఉద్యోగులు



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మండల పరిషత్ కార్యాలయంలో లో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ కుమార్ హార్ట్ ఎటాక్ రావడంతో నిన్న రాత్రి మరణించడం జరిగింది ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ అయిజ ఎంపీడీవో ఉపాధి హామీ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలనికోరారు.

## శాంతి భద్రతలు పరిరక్షించడానికె ఫ్లాగ్ మార్చ్ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** జిల్లాలో శాంతి బద్రతలు పరిరక్షించడానికి మరియు ఎలాంటి మత కల్లోహాలు జరగకుండా అరికట్టడానికి, ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలు ,జిల్లా పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. కేంద్ర సాయుధ బలగాలు 99 బెటాలియన్ రఫీడ్ యాక్షన్ ఫోర్స్ జిల్లాలో వారం రోజులపాటు నారాయణపేట, మక్తల్, ఉట్కూర్, మరికల్, కోస్గి, మద్దూర్ వంటి మండలాలలో మరియు సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ ను జిల్లా పోలీసులతో పాటు కలిసి నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శనివారం ఫ్లాగ్ మార్చ్ ను ఎస్పీ ప్రారంభించారు. నారాయణపేట టౌన్ లోని ఎస్పీ కార్యాలయం నుండి ఆర్డిఓ ఆఫీస్, సావర్కర్ చౌరస్తా, మెయిన్ చౌక్, సరబ్ బజార్, పళ్ళ, హరిజనవాడ, యాద్గిరి రోడ్డు, సత్యనారాయణ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా అనంతరం జాజాపూర్, కోటకొండ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ కిషోర్ కుమార్ రావు, సిఐలు శివశంకర్, రామ్ లాల్, ఆర్ ఐ నరసింహ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్లు రవీంద్ర రోషన్, రాజు, జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండలం పోలికే పాడు గ్రామాని కిచెందిన కావలి కోదండం (50) అనారోగ్యానికి గురై మృతి చెందగా ఆ కుటుంబానికి ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ఆర్థిక సహాయం కింద నాలుగు వేల రూపాయలు పంపించగా ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని బుద్ధారం గ్రామ ప్రధాన కార్యదర్శి రాచాల ఎల్ల గౌడ్ జిల్లెల్ల ఆదిత్యరెడ్డికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో ఆ రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో సంఘం రవి చాంద్ పాషా జమ్ములయ్య కావాలి బాలయ్య సత్యం నగేష్ వెంకట్ లడ్డు శీను గంగినేని లక్ష్మయ్య నిరంజన్ కే వెంకటయ్య లు ఉన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలోని రెండవ అంగన్వాడి సెంటర్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఏ విధంగా ఇవ్వాలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు, అదేవిధంగా ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, ఏఎన్ఎం బుజ్జి, అంగన్వాడి టీచర్లు నీలావతి, సుమతమ్మ, మంజుల, ఆయాలు, ఆశ వర్కర్, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తల్లిపాల తోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, తప్పనిసరిగా పిల్లలకు తల్లిపాలు పట్టించాలని అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి తెలిపారు. శనివారం కల్వకుర్తి ప్రాజెక్టు మొదటి సెంటర్లో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు, అమ్మ పాలు అమృతం వంటివని, త్వరగా జీర్ణం అవుతాయన్నారు, ముర్రుపాలు గంటలోపు పిల్లలకు త్రాగించాలని, ఎలాంటి జబ్బులు దరికి చేరావని ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ నిర్మల, అరుణ, జ్యోతి, ధనమ్మ నీలమ్మ , పిల్లల తల్లులు, తదితరులు ఉన్నారు.



**బిజినపల్లి మేజర్ న్యూస్:** నూతనంగా జన్మించిన ప్రతి నవజాత శిశువుకు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడమే శ్రేష్టమని లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ మేఘనా రెడ్డి అన్నారు.గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగనూరు ఖానాపూర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అనంతరం బాలామృతం పాకెట్లను అర్హులైన గర్భిణీలకు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి, మంగనూరు ఆరోగ్య కార్యకర్త టీ.యాదగిరి అంగన్వాడి కార్యకర్తలు మస్కూరి విజయలక్ష్మి సుమతి సుగుణ,రమాదేవి,సిబ్బంది మమత ఆశా కార్యకర్తలు, గర్భవతులు బాలింతలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని దాసర్ దొడ్డి గ్రామంలో అంగన్వాడి ఒకటి. రెండు సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వారోత్స వాలను ఉద్దేశించి అంగన్వాడి టీచర్స్ బసవలింగమ్మ,సువర్ణ, ఏ యన్ యం పద్మ, యం.యు.పి.యస్ ప్రధాన ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి అరవింద్ మాట్లాడుతూ... పుట్టపోయే బిడ్డకు గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైనవి బిడ్డ బలంగా ఆరోగ్యంగా ఉంటాడని తెలియజేశారు.మొదట గర్భం నుండి గర్భిణీ స్త్రీ పౌష్టికారమైన హార పదార్థాలు,ఆకుకూరలుపాలు,పండ్లు, గుడ్డుతో పాటు అంగన్వాడి కేంద్రాలలో ఒకపూట భోజనం చెయ్యాలని గర్భిణులకు,బాలింతలకు, క్యాల్షియం,ఐరన్ పెరుగుతుందని ప్రతి గర్భిణీ గర్భం దాల్చిన వెంటనే అంగన్వాడి సెంటర్ లో నమోదు చేసుకోవాలని, ఏయన్ యం దగ్గర నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి ఆయలు. కవితలక్ష్మి, నర్మదా, ఆశా వర్కర్స్ యస్.పార్వతమ్మ, జి వెంకటమ్మ, వివోఏ, నరసింహ, గర్భిణీలు, బాలింతలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామం అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ లలితమ్మ మాట్లాడుతూ తల్లిపాలలో ఉన్న ఆరోగ్యం డబ్బా పాలలో లేదని పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి తల్లిపాలు శ్రేష్టమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కమలాదేవి, ఉపాధ్యాయురాలు సంధ్య, అంగన్వాడి లలితమ్మ ,ఆశా వర్కర్ అలివేలమ్మ , ఆర్డీఏస్ జ్యోతి, అంగన్వాడి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం



**కోస్గి మేజర్ న్యూస్:** సుదీర్ఘకాలంగా సందిగ్ధంలో ఉన్న ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పై హర్షం వ్యక్తం చేస్తూ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కోస్గి మున్సిపల్ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శనివారం పట్టణంలో దళిత సంఘాల నేతలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముశ్రీఫా పోషప్ప, దళిత సంఘాల నాయకులు చిన్న కృష్ణ, గౌరగాళ్ళ కృష్ణ, బర్రె వెంకట్, ఎరుకలి కిష్టప్ప, చెన్నారం, కృష్ణ గుర్రాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగుల పక్షాన నిలబడిన సీఎం రేవంత్ రెడ్డి



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం జాబ్ విడుదల చేస్తామని చెప్పి నిన్న అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

## నేడు మండలానికి మంత్రులు ఎమ్మెల్యేలు రాక



**చిన్నచింతకుంట, మేజర్న్యూస్:** రాష్ట్ర మంత్రులు పలు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు ఆదివారం మండలానికి రానున్నట్లు మండల సీనియర్ నాయకులు గౌని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, టూరిజం%డ% ఎక్సైజ్ శాఖ మంత్రులు జూపల్లి కృష్ణారావు తోపాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి, ఏఐసిసి సభ్యులు వంశీచందర్ రెడ్డి ,సంపత్ కుమార్, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుంటారని ఆయన తెలిపారు.మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

## క్రీడా అకాడమీకి ఎంపికైన విద్యార్థికి సత్కారం



**మక్తల్ మేజర్ న్యూస్ :** వరంగల్ లో గత నెలలో జరిగిన అథ్లెటిక్స్ క్రీడా అకాడమీ ఎంపికలో మక్తల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి రాజేశ్వరి అండర్ 14 బాలికల విభాగంలో 300 మీటర్లు, 400 మీటర్లు, 600 మీటర్లు, 800 మీటర్ల పరుగు పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి క్రీడా అకాడమీ కి ఎంపిక అయినట్లు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరయ్య తెలిపారు.. ఈ సందర్బంగా పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయుల సమక్షంలో రాజేశ్వరిని ఘనంగా సన్మానం చేశారు. నాగేశ్వరయ్య మాట్లా డుతూ రాజేశ్వరి గత రెండు సంవత్సరాల నుండి నిరంతరం అథ్లెటిక్స్ విభాగంలో పాల్గొని జిల్లా, రాష్ట్ర స్తాయి పోటీలో అనేక పతకాలు సాధించిందని. మీరందరు కూడా గొప్ప క్రీడాకారులుగా తయారు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరయ్య, పి.డి పరంజ్యోతి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడీ, మందకృష్ణ మాదిగలకు పాలాభిషేకం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర మహాజన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా కో కన్వీనర్ గట్టు స్వామి మాదిగ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య స్వామి కె చెన్నయ్య బిజెపి మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి అరవింద్ రెడ్డి బేడ బుడగ జంగం అధ్యక్షులు సిరిగిరి మన్యం అశోక్ రెడ్డి సురేష్ గౌడ్ శివ నారాయణ సత్యం బాలస్వామి బి శీను దశరథం వెంకట్ జి చెన్నయ్య తదితరులు ఉన్నారు.

## అభ్యసన సామర్థ్యాల పెంపే లక్ష్యంగా పనిచేయాలి - డీఈవో గోవిందరాజులు




**కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో నాగర్ కర్నూల్, తెలకపల్లి, తాడూరు మండలాల ఉన్నత పాఠశాలల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు ఫిజికల్ సైన్స్ కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపైన కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశని ఉద్దేశించి నాగర్ కర్నూల్ డిఇఓ డాక్టర్ ఎం గోవిందరాజులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపరిచేందుకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నవంబర్లో జరగబోయే జాతీయ సాధన పరీక్షలో (నాస్) ప్రాథమిక, ఉన్నత పాఠశాలల స్థాయిలో 3వ,6వ 9వ తరగతుల విద్యార్థులలోని అభ్యసన సామర్థ్యాలను జాతీయ స్థాయిలో పరీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల తెలుగు, ఆంగ్ల, ఫిజికల్ సైన్స్, గణిత సామర్థ్యాలపై మరింతగా దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేలా తరగతి గదుల్లో బోధనా పద్ధతులు జరగాలన్నారు. ఇటీవలే గజిటెడ్ హెడ్మాస్టర్లుగా పదోన్నతులు పొందిన రమేష్ ,భాస్కరరావు, సుఖ జీవన్ రెడ్డి లను సన్మానించారు. ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు కేవలం ఫిజికల్ సైన్స్ బోధనల విధులను నిర్వర్తించేలా చూడాలని ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు నాగరాజ్, కృష్ణారెడ్డిలు డీఈఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, మూడు మండలాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా కె ఆర్ హరీష్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షునిగా అచ్చంపేట సీనియర్ జర్నలిస్టు కె.ఆర్.హరీష్ ని నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ గా ఆయన సేవలను గుర్తించి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గా నియమించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కె రవీంద్ర హరీష్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో కన్స్యూమర్ రైట్స్ ప్రొడక్షన్ ఫోరమ్ జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు నేషనల్ జనరల్ సెక్రెటరీ సి.ఎస్.రావు, తెలంగాణ స్టేట్ అధ్యక్షులు రవికుమార్,తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ జహీదా బేగం మరియు కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశరు. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో వినియోగదారులు ఎక్కడైనా మోసపోయిన ఎడల మా ఫోరం ద్వారా తగిన న్యాయం చేస్తానని ఆయన తెలియజేశారు. త్వరలో నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో కమిటీ సభ్యులను నియమిస్తామని తద్వారా మోసపోయిన వినియోగదారులకు ఫోరం అందుబాటులో ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఫోరమ్ నేషనల్ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన కొత్తకోట బి.ఆర్.ఎస్ నాయకులు



**మదనాపురం (కొత్తకోట), మేజర్న్యూస్ :** చర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయి రెడ్డి శనివారం ఉదయం జాతీయ రహదారిపై దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురై అకస్మాత్తుగా మృతి చెందాడు. గతంలో చర్లపల్లి గ్రామ సర్పంచ్ గా విధులు నిర్వహిస్తున్నప్పుడు గ్రామానికి , ప్రజలకు ఎనలేని సేవలు చేశారని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వనపర్తి జిల్లా మాజీ జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , ఉమ్మడి జిల్లా సి.డి.సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, చర్లపల్లి మాజీ సర్పంచ్ శ్యామ్, మృతుడికి నివాళులర్పించారు. అనంతరం సాయి రెడ్డి కుమారుడు సంజీవరెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఏటీఎం చోరీకి విఫలయత్నం




**గండీడ్ మేజర్ న్యూస్:** గుర్తుతెలియని దొంగల ముఠా గండీడ్ మండల కేంద్రంలోని ఎస్బిఐ ఎటిఎం లో డబ్బులు చోరీకి ప్రయత్నించినట్లు మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం 3:30 గంటలకు గుర్తుతెలియని దొంగలు మొహానికి గుడ్డలు కట్టుకొని గ్యాస్ కట్టర్ తో ఏటీఎం ని పగల కొట్టి డబ్బును చోరీ చేయడానికి ప్రయత్నించారు.దొంగలు సిసి కెమెరాల వైర్ కట్ చేసి సీసీ కెమెరాలకు బ్లాక్ స్ప్రే చేసి ఏటీఎం ని పగలగొట్టడంతో ఏటీఎంలో అమర్చిన సెన్సార్ల ద్వారా ముంబైలోని ప్రధాన కేంద్రానికి సమాచారం పోవడంతో అక్కడినుండి బ్యాంకు మేనేజర్ కు సమాచారం రావడంతో పోలీసులకు సమాచారం అందించారు.దొంగతనానికి పాల్పడుతున్నట్లు సమాచారం రావడంతో అక్కడికి పోలీసులు చేరుకునేలోపు ఇట్టి విషయాన్ని తెలుసుకుని దొంగలు పారిపోయారు.ఘటన స్థలాన్ని మహబూబ్ నగర్ జిల్లా డిఎస్పి వెంకటేశ్వర్లు,సిఐ గాంధీ నాయక్,క్లూస్ టీం కు సంబంధించిన సీఐ రాజేందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దొంగతనానికి ప్రయత్నించిన వారిని త్వరలోనే పట్టుకుంటామని, దొంగలు ఏటీఎంని పగలగొట్టడానికి ఉపయోగించిన గ్యాస్ సిలిండర్ను అంచన్ పల్లి సమీపంలో పడవేసి వెళ్లడంతో దాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని,ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, ఎక్కడైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పురుగుమందుతాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

### - ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎస్ఐ



**మిడ్జిల్ మేజర్న్యూస్:** ప్లాట్ విషయంలో న్యాయం జరగకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది బాధితుల కథనం ప్రకారం మిడ్జిల్ గ్రామానికి చెందిన రమేష్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో గత రెండు సంవత్సరాల క్రితం ప్లాటు కొనుగోలు చేసిన రిజిస్ట్రేషన్ నేటి వరకు చేయలేదు. రమేష్ తన సొంత జాగాను అదే గ్రామానికి చెందిన తింగిరికారి ప్రకాష్కు అమ్మినాడు ప్రకాష్కు సంబంధించిన ప్లాటును ఇచ్చాడు అమ్మిన సమయంలో ప్లాటుకు రహదారులను చూపించాడు ప్రస్తుతం ఎలాంటి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నాటు కొనుగోలు రద్దు చేసుకొని నా ఫ్లాట్ నాకు ఇవ్వాలని ప్రకాష్ ని కోరారు. పెద్దల సమక్షంలో మాట్లాడిన పరిష్కారం కాకపోవడంతో లో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది ఫిర్యాదు చేసి వారం రోజులు అయినా ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగాడు గమనించిన కుటుంబ సభ్యులు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సైని వివరణ కోరగా బాధితులు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తల్లిపాలు తాగిన పిల్లలు చురుగ్గా ఉంటారని, పోత పాల వలన పిల్లలు జబ్బుల కు గురి అవుతారని ఐసిడి ఎస్ సూపర్వైజర్ భారతి పేర్కొన్నారు. శనివారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాలే పిల్లలకు శ్రీరామ రక్ష అని, బిడ్డ పుట్టిన గంటలోపువచ్చే ముర్రుపాలు పిల్లలకు ఖచ్చితంగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రచన, ఏఎన్ఎం ఉమాదేవి, హెల్త్ సూపర్వైజర్ జయ, ఆశా వర్కర్ శైలజ, కౌన్సిలర్ విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి ,ఉపాధ్యాయురాలు అనురాధ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మసిగుండ్లపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం అంగన్వాడి టీచర్ రాణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది పిల్లలకు వ్యాక్సిన్ లాగా తల్లిపాలు పనిచేస్తాయన్నారు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పంపిణీ చేసిన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు అంగన్వాడి టీచర్స్ అందించే సరుకులను ప్రతి ఒక్క తల్లి బిడ్డలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నీలమ్మ. ఆయా లావణ్య ఆశ కార్యకర్త యాదమ్మ గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలి : ఎస్పీ జానకి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** నేరాలకు పాల్పడితే శిక్షపడుతుందనే భయాన్ని నేరస్థులకు కలిగించాలని ఎస్పీ డీ.జానకి అన్నారు. శనివారం పోలిసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో కోర్టు లైసన్ ఆఫీసర్ మరియు కోర్ట్ డ్యూటీ పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. గత నెలలో కన్విక్షన్ రావడానికి కృషి చేసిన పోలీస్ అధికారులు ప్రశంసా పత్రాలు ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, పీ పీ బేక్కం జనార్ధన్, ఏ పీపీ డీ ఎస్పీ వెంకటేశ్వర్లు, డీసిఆర్బీడీ ఎస్పీ రమణా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మృతి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మక్తల్ పట్టణానికి చెందిన దంతనూరు కుర్మయ్య అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో శుక్రవారం గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడని తెలిపారు. రాత్రి సమయంలో గూడ్స్ రైలు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం వాకింగ్ కి వెళ్ళిన వ్యక్తులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెళ్లి పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

## గుర్తుతెలియని మగ శవం లభ్యం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని గుడేబల్లూర్ సమీపంలోని 167 జాతీయ రహదారి కృష్ణ నది వంతెన పై శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో గుర్తు తెలియని మగ శవం లభ్యమైనట్లు ఎస్సై నవీద్ తెలిపారు. వయసు 35 సంవత్సరాలు ఉంటుందని మృతిడి మెడపై కత్తి కాట్లు ఉన్నట్లు గుర్తించారు.మృతిడి వివరాలు తెలియాల్సి ఉందని, గుర్తుపట్టిన వారు 8712670413 నెంబర్ కు,కృష్ణ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఎస్సై కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీద్ తెలిపారు.

## కోయిల్సార్ ప్రాజెక్టులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిది లోని కోయిల్ సాగర్ డ్యామ్ లో గుర్తుతెలియని మగ మనిషి శవం లభ్యం, గుర్తుపట్టుటకు ఆనవాలు అందాదా. 50 సంవత్సరాల వయసు కలిగి, ఎత్తు 5ఫీట్లు మరియు బ్లాక్ అండ్ వైట్ కలర్ కలిగిన నిలువుగీతల షర్టు మరియు బ్లాక్ పాయింట్ ధరించి ఉన్నాడు, బట్ట తల కలిగి ఇట్టి మనిషి అందాదా మూడు రోజుల క్రితం డ్యామ్ లో పడి చనిపోయినట్లుగా ఉన్నాడు అనే స్థానిక ఎస్సై నాగన్న. తెలిపారు ఇట్టి మనిషి ఆచూకీ తెలిసినవారు క్రింద కనబరిచిన నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలుపాలని వారు అన్నారు.8712659349.

## సీఈఐఆర్ పరిజ్ఞానంతో దొరికిన ఫోను బాధితుడికి అప్పగింత



**గోపాలపేట మేజర్ న్యూస్ :** పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సి ఈ ఐ ఆర్ అనే సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితునికి అందజేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా యుగంధర్ అనే యువకుడు వృత్తిరీత్యా సూపర్వైజర్ గా మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలో పనిచేస్తున్నాడు జులై 10వ తేదీన తన సెల్ ఫోను పోగొట్టుకున్నాడు వెంటనే గోపాల్పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో తన 25 వేల విలువగల సెల్ ఫోన్ గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ధరణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ధరణి దరఖాస్తుల పెండింగ్ పై ప్రిన్సిపల్ సెక్రటరీ ల్యాండ్ రెవెన్యూ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి కేసులు పెండింగ్ లేకుండా వచ్చిన రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని, ఒక వేళ దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే అందుకు గల నిర్దిష్టమైన కారణాలను చూపిస్తూ తిరస్కరించాలని కలెక్టర్లను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీఓ, తహాశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ధరణి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, ముఖ్యంగా సక్సెషన్, మ్యూటేషన్ వంటివి లాగిన్‌లో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్డీవో, తహాశీల్దార్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీవో పద్మావతి, ఏ. ఒ భానుప్రకాష్, తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## జక్లేర్ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జక్లేర్ ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నాణ్యతను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, విద్యపై ఉపాధ్యాయులని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. అంతకు ముందు మక్తల్ లో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆ తర్వాత ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు అనుకూలంగా రావడంతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కోళ్ళ వెంకటేష్, గణేశ్ కుమార్, బోయ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, చెన్నయ్య సాగర్, శ్రీనివాస్ రెడ్డి, కావలి తాయప్ప, నాగరాజ్, కావలి రాజేందర్, చందాపూర్ వెంకట్రాములు, బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా గురుకులాలలో నిర్లక్ష్యం

### - బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లాలలో గురుకుల ఉపాధ్యాయులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని , విద్యార్థుల పట్ల కనీస జాగ్రత్త లు తీసుకోవడం లేదని బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి దాబాలలో గురుకుల విద్యార్థులు కనిపిస్తున్నారని ఆయన తెలిపారు. గురుకులాలపై అధికారుల కనీస స్పందన కరువైందని ఆయన అన్నారు. గురుకులలో కొందరు ఉపాధ్యాయులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, అర్ధరాత్రి వేళ విద్యార్థులు అసలు ఎందుకు దాబాలకు వస్తున్నారని, దాబా వారు వారికి ఎందుకు సహకరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్ ప్రభుత్వానికి , అధికారులకు పట్టదా అని ఆయన ప్రశ్నించారు.

## పొలంలో వేసిన పంటను అక్రమంగా దున్నివేసినందుకు వ్యక్తి రిమాండ్ : ఎస్సై ఏ నాగరాజు

**అలంపూర్ మేజర్‌న్యూస్:** ఓ రైతు తన పంట పొలంలో వేసిన పంటను, కర్నూలు జిల్లా నందికొట్కూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా పంటను దున్నేసినందుకు శుక్రవారం రాత్రి రిమాండ్ కు తరలించడం జరిగిందని అలంపూర్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అలంపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు తన పంట పొలంలో పంటను వేయడం జరిగింది గొల్ల శశిధర్ అనే వ్యక్తి అక్రమంగా వేసిన పంటను దున్ని వేశారు. పంటను వేసిన రైతు అల్లంపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అక్రమంగా పంటను దున్నువేసిన గొల్ల శశిధరపై పై కేసు నమోదు చేసి శుక్రవారం అల్లంపూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముందు హాజరుపరచగా అతనికి 14 రోజులు రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై ఏ నాగరాజు తెలిపారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కొరకు ప్రత్యేక బృందాల ఏర్పాటు

### - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఎల్.ఆర్.ఎస్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాలో నాన్ లేఅవుట్ భూముల క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న లేఔట్ ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను ప్రభుత్వం విధించిన గడువు మార్చి 2025 నాటికి సజావుగా పూర్తయ్యే అన్ని విధాల చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐ.డి.ఓ.సి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానం పై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగ వద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని , దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తుల ఆమోదించి సదరు భూముల క్రమబద్ధికరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకుపైగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సి.జి.జి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్కూటినీ కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1% దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , హైదరాబాద్ జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్ ప్రో సీడింగ్ జారీ అవుతాయని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కే సీతారామారావు , డి.పి. ఓ కృష్ణ, కలెక్టరేట్ తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరేష్, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట కల్వకుర్తి పట్టణాల మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆశించిన అభ్యసనా సామర్థ్యాలు రావాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** శనివారం మహబూబ్నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మహబూబ్నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, దేవరకద్ర బాలికల ఉన్నత పాఠశాల, పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కన్మనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేముల లో జరిగిన పాఠశాల కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్నారు. డీఈవో ఆయా పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించారు తరగతి గదిలో విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాలను పరిశీలించి కార్యాలయం లోని రిజిస్టర్లను తనిఖీ చేశారు ఉపాధ్యాయుల హాజరు విద్యార్థులు హాజరులను పరిశీలించారు. రెగ్యులర్గా పాఠశాలకు రాని విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు ఎవరైనా విద్యార్థి ఎక్కువ రోజులు పాఠశాలకు రాకపోతే వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల లోపల ఆశించిన అభ్యసన ఫలితాలను సాధించడానికి బోధనా విహారము పటిష్టంగా తయారు చేసుకుని తరగతి గదిలో విద్యాబోధన చేయగలనని తెలియజేసినారు మూస పద్ధతిలో బోధన చేయకుండా సృజనాత్మకంగా బోధించాలని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేటట్లు పాఠశాల వైపు ఆకర్షితులు అయ్యేటట్లు పాఠశాలలో బోధన అభ్యసన కృత్యాలను నిర్వహించవలెనని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సూచించారు. కనుమనూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలసభ కార్యక్రమాన్ని పరిశీలించినారు పేరూరు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

## స్వచ్ఛతనం పచ్చదనం పై అధికారుల సమీక్ష సమావేశం



**ఐజ మేజర్ న్యూస్:** అయిజలో ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ ధనం పచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశము నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి బి నర్సింగ్ రావు డిఆర్డిఓ మరియు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్ఛదనం ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులకు వివరించారు తేదీ 5/8/2024 నుండి 9/8/2024 వరకు స్వచ్ఛ ధనం పచ్ఛదనం కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించుటకు ఆదేశించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు జిపి స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు మరియు ఈజీఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456, 9440126456